# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 04 అక్టోబర్ 2024

## పసుపుల వెంకటమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఉచిత త్రాగు నీరు

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**

విజయదశమి సంధర్బంగా ప్రతి రోజు సాయంత్రం 6:30 నుంచి 12గంటల వరకు స్థానిక శివాలయం సెంటర్ నందు భక్తులకు ఉచిత త్రాగునీరు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఫౌండర్ పసుపుల సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ 3వ సంవత్సరం కూడ పసుపుల వెంకటమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత మంచినీళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులందరూ కూడ దాహార్తిని తీర్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకులు, మా తల్లిదండ్రుల చేతులమీదుగా గురువారం సాయంత్రం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, సుబ్బన్న, సునీల్, గోపి, శివయ్య పాల్గొన్నారన్నారు.



## పిడుగుపాటుతో ముగ్గురు మృతి

**పెండ్లిమర్రి, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

మండలంలోని తుమ్మలూరు స మీపంలో పిడుగుపాటుతో ముగ్గురు మృతి చెందారు. వివరాలిలా ఉన్నా యి. తుమ్మలూరు గ్రామానికి చెం దిన శివపార్వతి(30), తేజేశ్వర్‌రెడ్డి (12) ఎనుములు మేపుకునేందుకు వెళ్లారు. గురువారం ఉరుములు, మెరుపులతో వర్షం పడడంతో చెట్టు కింద ఉన్న వీరిపై పిడుగు పడడంతో మృతి చెందారు. మారుతీ ప్రసాద్ (26) అనే వ్యక్తి పగడాలపల్లెలో జరిగిన ఘటనలో మృతి చెందాడు. వీరి మృత దేహాలను శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.



# ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశం





**రాయచోటి, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి మండిపల్లి రాయచోటి ఆర్టీసీ బస్టాండులో 9 నైతన బస్సులను గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందని రాబోయే కాలంలో ఏపీఎస్ ఆర్టీసీని ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైనసేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి తెస్తామన్నారు. రాయచోటి నుంచి విజయవాడకు, మదనపల్లె నుంచి విజయవాడకు సూపర్ లగ్జరీ బస్సులను, రాయచోటి నుంచి తిరుమలకు నేరుగా రెండు సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభించామన్నారు. అలాగే తిరుపతికి 3 బస్సులు అందులో 1 ఆర్డినరీ కూడా ఉందన్నారు. రాయచోటి నుంచి వేంపల్లెకు ఒక ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. రాయచోటి బస్టాండు నుంచి ఎస్ఎన్ కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

## హత్య రాజకీయాలతో ఎదిగింది వైఎస్ కుటుంబమే

- వైఎస్ కుటుంబ సభ్యులదే అక్రమ మైనింగ్
- ఐదేళ్లు మట్కా డబ్బులతోనే ఫ్లెక్సీలు
- కూటమి ప్రభుత్వంతోనే మట్కా, జూదంపై ఉక్కు పాదం
- దొంగతనాలను కూడా రాజకీయాలకు వాడుకుంటున్న ఎంపీ
- వారి బాధితులకు న్యాయం చేస్తే తప్పుడు ఆరోపణలా?
- ఎంపీ హుందాగా వ్యవహరించాలి
- తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

**పులివెందుల, అక్టోబరు 3, ప్రభాతవార్త ః**



పులివెందుల నియోజకవర్గంలో హత్య రాజకీయాలతోనే వైఎస్ కుటుంబం రాజకీయంగా ఎదిగిందని, చేరదీసిన వారిని హతమార్చి గనులను ఆక్రమించి అక్రమ మైనింగ్ చేయగా వచ్చిన సొమ్ముతోనే వైఎస్ కుటుంబం రాజకీయం చేస్తోందని, కూటమి ప్రభుత్వంలో మట్కా, జూదంపై ఉక్కు పాదం మోపాలని పోలీసు యంత్రాంగానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, మీలాగా ఐదేళ్లు మట్కా డబ్బులతో ఫ్లెక్సీలు కుట్టకున్న దౌర్భాగ్యస్థితికి దిగజారలేదని పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెదేపా 100రోజుల పరిపాలన గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచిది కాదన్నారు. పులివెందులలో హత్య రాజకీయాలతోనే వైఎస్ కుటుంబం ఎదిగింది అని, గతాన్ని మరిచిపోవద్దన్నారు. గతంలో డీఎన్‌రెడ్డి హయాంలో పులివెందుల ఎంతో ప్రశాంతంగా ఉండేదని, వైఎస్ కుటుంబ సభ్యులు పులివెందులలో రాజకీయం మొదలుపెట్టిన నాటి నుండి శాంతిభద్రతలకు విఘాతం కలిగిందన్నారు. నేడు హత్యల గురించి వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా హయాంలో దళిత మహిళ దారుణహత్యకు గురికావడం, చంద్రబాబునాయుడు వస్తున్నారని టపాసులు కాల్చినందుకు అంబకపల్లెలో నాగరాజు హత్య చేయడం ఇలా చెప్పుకుంటూ పోతే పులివెందులలో హత్యా రాజకీయాలను ప్రోత్సహించింది వైఎస్ కుటుంబం కాదా అని ఆయన ప్రశ్నించారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో పులివెందులలో కట్టిన ప్రతి ఫ్లెక్సీకి కూడా మట్కా డబ్బుతో కట్టిందేనన్న విషయం వైఎస్ అవినాష్‌రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. ఇక జూదం విషయానికి వస్తే సింగిల్‌విండో ఈశ్వరయ్య తోటలో వైఎస్ బాస్కర్‌రెడ్డి దగ్గరుండి మరీ జూదం ఆడించారని, ఈ విషయం కూడా నీకు తెలియదా అని ఎంపీని బీటెక్ రవి ప్రశ్నించారు. దొంగతనాల విషయం కూడా ప్రభుత్వానికి అంటగడుతున్నారని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన దొంగలు ఇక్కడ దొంగతనాలు చేయడం కూడా తెదేపా ప్రభుత్వం మీద నిందలు వేయడం సమంజసం కాదన్నారు. వ్యవస్థను సర్వనాశనం చేసింది వైఎస్ కుటుంబమేనని, ప్రస్తుతం పులివెందుల ప్రశాంతత గురించి వారు మాట్లాడడం చూస్తోంటే పులివెందుల ప్రజలు సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందన్నారు. ఇక రాజగోపాల్‌రెడ్డి విషయానికి వస్తే వైఎస్ కుటుంబ సభ్యుల ఆసుపత్రిలో పనిచేసే ఓ మహిళ ఫిర్యాదు మేరకే రాజగోపాల్‌రెడ్డి విషయం జరిగిందన్నారు. పోలీసులు విచారించి అన్ని నిజాలు నిగ్గు తేలుస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

## రాజంపేట మున్సిపల్ సమావేశం రసాభాసా

**పనులు చేయకుండా రూ.25లక్షలు దుర్వినియోగం**

**విజిలెన్స్ విచారణకు నిర్ణయం... అధికారుల తీరుపై కౌన్సిలర్ల ఆగ్రహం**

**సర్దిచెప్పిన ఎమ్మెల్యే అమర్‌నాధ్ రెడ్డి... మిధున్ రెడ్డికి టీడీపీ నిరసన సెగ**

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**

రాజంపేట మున్సిపల్ సమావేశం రసాభాసాగా మారింది. గురువారం మున్సిపల్ చైర్మెన్ పోలా శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే అమర్‌నాధ్ రెడ్డి పాల్గొన్నారు. స్వపక్ష వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్లే అధికారుల పనితీరుపై విరుచుకుపడ్డారు. ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. పనులు చేయకుండానే రూ. 25లక్షలు నిధులు దుర్వినియో గం చేశారని కౌన్సిలర్ డొంకా సూరి ఆరోపించారు. పనులు చేయకుండానే బిల్లులు ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. ఇంజనీరింగ్ విభాగంలో దారుణమైన పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. డీఈ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇంజనీరింగ్ సెక్షన్‌లో గట్టిగా మాట్లాడితే ఫైల్‌లు మాయం అవుతున్నాయని ప్రశ్నించారు. స్వయంగా మున్సిపల్ చైర్మెన్ ఆదేశాలతో చేసిన పనులకు కూడ బిల్లులు చెల్లించేందుకు ఎం బుక్ రికార్డు చేయని పరిస్థితి ఏర్పడిందని సూరితో పాటు మున్సిపల్ వైస్‌చైర్మెన్ మర్రి రవి మరో కౌన్సిలర్ న్యామతుల్లా కూడ ధ్వజమెత్తారు. అత్యవసర పనులు చేస్తే కూడ బిల్లులు రికార్డు చేయకపోవడం పట్ల మండిపడ్డారు. వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మెన్ పోలా శ్రీనివాసులు రెడ్డి స్పందించి మున్సిపాల్టిలో పైసా దుర్విని యోగం అయిన సహించేది లేదని స్పష్టం చేశారు. నిధుల స్వాహాపై విచారణకు ఆదేశిస్తాం అన్నారు. విజిలెన్స్ విచారణ కూడ కోరుతూ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి తీర్మాణం కూడ చేసి పంపేందుకు సిద్ధమే అన్నారు. పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డారు. కొత్త కమీషనర్ నాగేశ్వరరావు జోక్యం చేసుకొని ఇక నుంచి మున్సిపాల్టీలో అధికారులు ఎవరూ స్పందించకపోయిన తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్‌నాధ్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్లు సమన్వయంతో మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కూడ సక్రమంగా పనిచేయాలని కోరారు. సమావేశంలో ఏఈ మల్లేష్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సునయన, కౌన్సిలర్లు వెంకటరమణారెడ్డి, తుపాకుల అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై భారం పడకూడదన్ననే వైసీపీ లక్ష్యం

**మున్సిపల్ గెజిట్ ధరలనే అమలు చేయాలి... కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి**

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పుర ప్రజలకు భారం పడకూడదు అన్నదే దసరా సంధర్భంగా నిర్వహించే మున్సిపల్ ఎగ్జిబిషన్‌లో మున్సిపల్ గెజిట్ మేరకు నిర్ణయించిన ధరలు అమలు చేయాలని 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గెజిట్‌లో పేర్కొన్న ధరలకే ఎగ్జిబిషన్ టికెట్ల రేట్లు ఉండాలని, గతంలో తమ ప్రభుత్వం ఉన్న సమయంలో ఎలాంటి ప్రవేశము లేకుండా ఉచితంగా అమలు చేశామని గుర్తు చేశారు. ఆ సమయంలో కూడ ప్రవీణ్ ఎంట్రీ టికెట్ ఫ్రీ చేసి, లోపల జెయింట్ వీల్ లాంటి సామాత్రి ధరలు అధికంగా విక్రయించారని విమర్శించారు. కానీ ప్రస్తుతం వారి ప్రభుత్వంలో రీ ఎంట్రీ టికెట్ ఉందని, లోపల ధరలైన గెజిట్ ప్రకారం ఉండేలా చూడాలని వివరించారు. తాను ఎంట్రీ టికెట్ ఫ్రీ చేయాలని కోరతామన్నారు. తాను ఎంట్రీ టికెట్ ఫ్రీ చేయాలని కోరతామన్నారు. అదేవిధంగా గతంలో తమ ప్రభుత్వ పాలనలో ఎగ్జిబిషన్ గుత్తేదారులు బకాయి పడ్డారని తెలిపిన ప్రవీణ్ ఎంట్రీ టికెట్ లేకపోవడం వల్ల కేవలం జీఎస్టీ ఎంట్రీ టికెట్ లేకపోవడం వల్ల కేవలం జీఎస్టీ మాత్రమే తమ వారు చెల్లించలేదని, 2014-19 వరకు కూడ ఎగ్జిబిషన్ గుత్తేదారుల బకాయిలు అన్ని వసూలు చేయాలని కోరి ఉంటే హర్షించేవారు అన్నారు. ఇది ఏమైనా మేరకు ధఱలు అమలు చేయాలన్న టిడిపి నాయకులు ప్రవీణ్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు.

## అన్నమయ్య ఆయకట్టు రైతులపై 'పిడుగు'

**22,500ఎకరాల్లో సాగుకు షాక్... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అన్నదాతల్లో అలజడి**



**రాజంపేట అర్బన్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**

రాజంపేట రైతాంగానికి పిడుగులాంటి వార్త. 22500 ఎకరాల సాగు చేసే రైతులకు షాక్ కలిగించే నిర్ణయం. అసలే గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లలో అరకొర వర్షాలతో అంతంత మాత్రంగానే పంటలు సాగు చేసిన రైతాంగానికి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ముగిసింది. రబీ సీజన్‌లో పంటల సాగుకు శుభవార్త ప్రభుత్వం నుంచి వస్తుందనుకుంటున్న తరుణంలో పిడుగులాంటి వార్త వినాల్సి వస్తోంది. వివరాల్లోకి వెలితే.. రాజంపేట, పుల్లంపేట మండలాల రైతాంగానికి వర ప్రసాదిని అయిన అన్నమయ్య ప్రాజెక్టు కింద 22500 ఎకరాల ఆయకట్టు ఉంది. 2021లో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. దీంతో 200 సంవత్సరాలుగా ఆయకట్టు భూముల్లో సాగు కరువైంది. ప్రాజెక్టు నిర్మాణం తరువాత బీడు భూములు సైతం సస్యశ్యామలం అయ్యాయి. ప్రధానంగా ఆకేపాడు 14గ్రామాలు, బ్రాహ్మణ పల్లె, వరదయ్యగారి పల్లె, మిట్టమీద పల్లె, శవణ వారి పల్లె, కొల్లావారి పల్లె పంచాయతీల పరిధిలోని సుమారు 45గ్రామాల రైతాంగం కేవలం అన్నమయ్య ప్రాజెక్టు మీదే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2022-23 ప్రస్తుతం వరకు మండలంలో చెరువులు నిండలేదు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడంతో నీటి సమస్య తీవ్రమైంది. పైన పేర్కొన్న 60గ్రామాలలో భూ గర్భజలాలు అడుగింటిపోయాయి. ప్రధానంగా 7పంచాయతీలలో రైతులు భూగర్భ జలాలు అడుగింటి దారుణమైన పరిస్థితిని చవి చూస్తున్నారు. 700 నుంచి 1000అడుగుల లోతు బోరు వేస్తే కానీ నీటి జాడ కనిపించడం లేదు. అన్నమయ్య ప్రాజెక్టులో నీరు నిల్వ ఉంటే ఆకేపాడు 14గ్రామాలకు నీటి సమస్యే తలెత్తదు. మిగతా 5గ్రామపంచాయతీల్లో అన్నమయ్య ప్రాజెక్టు ప్రధాన కాలువలో నీరు ప్రవహించడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి పంటలు సాగుకు సమస్య లేకుండా పోయేది. గత రెండేళ్లుగా ప్రాజెక్టులో నీరు నిల్వ లేకపోవడం వర్షాలు తక్కువ కావడంతో చెరువులు నిండలేదు. ఫలితంగా భూగర్భ జలాలు కూడ అడుగింటిపోతున్నాయి. ఉమ్మడి కడప జిల్లాలో భూగర్భ జలాలు వేగంగా అడుగింటిపోతున్న గ్రామాలలో పైన పేర్కొన్న 5గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అన్నమయ్య ప్రాజెక్టును నిర్మాణం పనులు ఈ ఏడాదైనా చేపడితారన్న ఆశ రైతతాంగంలో ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా 25శాతం కూడ పనులు జరగని ప్రాజెక్టుల పనులన్ని రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. అన్నమయ్య ప్రాజెక్టును గత ఏడాది మార్చిలో 787కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. అయితే అంచనా వ్యయం కంటే తక్కువకు 660.23కోట్ల అంచనా వ్యయంతో హైదరాబాద్‌కు చెందిన రాఘవ ఇన్ ఫ్రా సంస్థ పనులు చేజిక్కించుకుంది. అగ్రిమెంట్ ఇతర సాంకేతిక పరమైన పనులు పూర్తి అయ్యే దానికి 6నెలలు పట్టింది. ఇంతలోను ఎన్నికల సీజన్ కావడం జగన్ సర్కార్ అన్నమయ్య ప్రాజెక్టు పునర్మించేందుకు ఆసక్తి చూపకపోవడంతో గుత్తేదారు కూడ మిన్నకుండిపోయారు. కొన్ని ఇన్విస్టిగేషన్‌పనులు తప్ప ఎలాంటి నిర్మాణం పనులు చేపట్టలేదు. అన్ని కలిపి కూడ 5శాతం మించి పనులు జరగలేదు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఎలాంటి నిర్మాణం పనులు జరగని అన్నమయ్య ప్రాజెక్టు పనర్నిర్మాణ పనుల టెండర్లను రద్దుచేసే అవకాశాలు ఉన్నాయని ఇరిగేషన్ వర్గాలు తెలిపాయి.



## ఉన్నచోట ఊడ్చకొచ్చాం : ఎల్లేచోట మొదలెడదాం

**ఉద్యోగ బాధ్యతలు ఊసేలేదు - ఆదాయాల పైన అధికారుల ఆశ తీరలేదు**

**రాజంపేట,అక్టోబర్ 03,ప్రభాతవవార్త :**

ఉన్నచోట ఊడ్చుకొచ్చాం వెళ్లే చోట మొదలెడదాం అంటే ఇదేదో పాకీ పని చేచేదో లేదా గత ప్రభుత్వంలో చెత్తను ఊడ్చి తీసుకెళ్లే క్లాప్ మిత్ర అని అనుకుంటే మాత్రం పప్పులో కాలేసినట్లే ఇది అలాంటి చెత్త ఊడ్చడం కాదు. ఇటీవల బదిలీలైన రెవెన్యూ శాఖ అధికారులు, ఇన్‌చార్జులు, వివిద శాఖలకు సంబందించిన అధికారులు ఊడ్చిన ఆదాయాల ఊడ్పిడి ప్రస్తుతం బదిలీలైన రెవెన్యూ శాఖల అధికారుల గురించి ఆయా మండలాల్లోని ప్రజలు, దళారులు, చోటా మోటా నాయకులు, కార్యాలయాల్లో పని చేసే క్రింది స్థాయి అధికారులు చెవులు కొరుక్కుంటున్న గుసగుసలు, అయితే ఇవి పుకార్లు, ఆరోపణలు, అనుమానాలు, కానే కాదు. నూటికి నూరు పాళ్లు నిజమే అన్నట్లు తెలిసింది. వీరు ఇంత కాలం పని చేసినా అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడి ఉన్నకాడికి ఊడ్చుకొని వెళ్లినట్లే తెలుస్తోంది. దీనికి కారణం అధికారులు బదిలీల సమయాల్లో వారి వారి గాడ్ ఫాదర్ ల ద్వారా కొంత మంది రాజకీయ చోటా మోటా నాయకులైన దళారుల ద్వారా ఎన్ని లక్షలైనా ముట్టజెప్పి బదిలీ కాకుండా వారు నాయకుల చుట్టూ రాత్రింబవళ్లు కసరత్తులే వీటికి సాక్ష్యం. ఇంకొంతమంది అయితే అందని ద్రాక్ష పుల్లన అన్నచందంగా ఇంకా ఇక్కడుండడం దేనికి ఇప్పుడున్నది ఊడ్చేశాం, ఇది వదిలి ఆ ఖర్చేదో పెట్టుకొని మంచి స్థానం చూసుకుంటే అప్పుడు మన ఆదాయాల ఆట మొదలెడదాం అని ఊడ్చిన సంపద మూట గట్టుకొని పెట్టా పెడాకులతో సర్దుకుంటున్నట్లు తెలుస్తోంది. బదిలీలు జరిగి కేవలం వారం రోజులు మాత్రం అయ్యింది. దీంతో కొంత మంది విధుల్లో చేరితే మరికొంత మంది చేరి సెలవుల పై వెళ్లినట్లు కూడా తెలుస్తోంది. బాధ్యతలు తీసుకున్న అదికారులు చేరి నాలుగు రోజులు కాక ముందే అక్కడున్న సిబ్బందితో మండల పరిస్థితులు, నాయకుల తీరు తెన్నులు, అదాయ వనరుల మూలాల గురించి తెలుసుకుంటున్నట్లు తెలిసింది. ఇది పూర్తి స్థాయిలో తెలుసుకోక ముందే ఆ విఆర్‌ఓలు, కార్యాలయ సిబ్బందికి బదిలీల జాబితా వెలువడింది. దీంతో తాహశీల్దార్లు నేనే కొత్త వచ్చే వాళ్లు కూడా కొత్తే ఇక మన పనులు కొద్ది నెలల వరకు అంతే సంగతి జెబులలో లెక్క హోటల్ బోజనం స్వంత ఖర్చులు తప్పవని తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏ శాఖలకు సంబంధించిన ఆ శాఖల అధికారుల ఆలోచనలు, ఎవరికి వారే ఎమునా తీరే అన్న చందంగా వారు ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఉద్యోగ భద్రతలు సూసుకోవాల్సిన అధికారులు వాటిని పక్కన బెట్టి సీటులో కుర్చొన్నప్పటి నుంచి సీటు చుట్టూ వాస్తులు చూసుకొని ఆదాయాల కోసం ఉతుకులాడుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రజా ధనంతో ప్రభుత్వ ఉద్యోగం చేసి నెల నెలా జీతాల రూపంలో వేలకు వేలు ప్రజా ధనాన్ని పొందుతున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు కనీసం ప్రజా సేవ చేసేందుకు దివిటీలు పెట్టి వెతికినా మచ్చుకంతైనా కనపడక పోవడం ఆశ్చర్యకరం వీరితో గత ప్రభుత్వంలో ఎంతో మంది పేదలు, బాధితులు ఎదుర్కొన్న సమస్యలు, అనుభవిస్తున్న కస్టనస్టాలు వర్ణనా తీతం గత ప్రభుత్వం పై విరక్తి చెంది ప్రజలు ప్రస్తుతం ఎన్నుకొన్న కూటమి ప్రభుత్వ నాయకులైన అవినీతి అధికారులపై కొరడా జులిపి మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చూస్తారని ఆలోచనలు ప్రజల్లో మెండుగా కనబడుతున్నట్లు తెలుస్తోంది.

## ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా విజలెన్స్ తనిఖీలు

**ఉక్కిరి బిక్కిరైన ఆరోగ్య శాఖాధికారులు**

**రాజంపేట,అక్టోబర్ 03,ప్రభాతవవార్త :**

రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గురువవారం అకస్మికంగా విజలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాల్లోని అన్ని మండలాలకు అన్ని వేళలా అత్యున్నతమైన మెరుగైన వైద్యసేవలు, అందించేందుకు ఈ ఆరోగ్య కేంద్రాన్ని కోట్లాది రూపాయలతో నిర్మించి వంద పడకల ఆసుపత్రిగా చేయడమే కాకుండా ట్రావమే కేర్ ఆసుపత్రిగా చేయడం జరిగింది. అన్ని విభాగాలకు కావాల్సిన అన్ని రకాల పరికరాలను కోట్లాది రూపాయలతో కొనుగోలు చేయడం జరిగింది. అయితే ఇక్కడున్న వైద్యాధికారులు సక్రమంగా విధులు నిర్వహించకపోవడం ఒక ఎత్తయితే లక్షలాది రూపాయలతో కొనుగోలు చేసిన విలువైన పరికరాలను వాడకుండా తుప్పు పట్టేలా చేసి మూలన పడేశారు. ఇవే కాకుండా ఆసుపత్రిలో పరికరాలను తీసుకెళ్లినట్లు కూడా ఫిర్యాదులందడంతో విజలెన్స్ అధికారులు ఉన్నపళంగా తనికీలు చేపట్టడం జరిగినట్లు తెలిసింది. దీంతో ఆసుపత్రి అధికారులు ఉక్కిరి బిక్కిరి అయినట్లు తెలిసింది. అయితే విజలెన్స్ అధికారులు తనికీలు చేపట్టిన 5,పది నిమిషాల్లోనే పోన్‌లు రావడంతో తనిఖీలు నిలిపి హుటాహుటిన వెళ్లిపోయినట్లు కూడా తెలిసింది. ఏ క్షణమైనా ఆరోగ్య కేంద్రం మరికొన్ని కార్యాలయాలపై అకస్మికంగా విజలెన్స్ దాడులు జరిగే అవకాశాలు ఉన్నట్లు ప్రజల్లో చర్చ జరుగుతున్నాయి.

## భారీగా జిలెటిన్‌స్టిక్స్ పట్టివేత

**పులివెందుల, అక్టోబరు 3, ప్రభాతవార్త ః**



పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో మైనింగ్ ప్రాంతంలో భారీగా అక్రమ జిలెటిన్ స్టిక్స్ పట్టివేతతో డొంక కదులుతోంది. పోలీసు యంత్రాంగం పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టారు. అక్రమంగా నిల్వ ఉంచిన జిలెటిన్‌స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రమైన వి.కొత్తపల్లెలో గత ఆదివారం రాత్రి వీఆర్‌ఏ నరసింహులు కుటుంబంపై జిలెటిన్‌స్టిక్స్ పేల్చి వీఆర్‌ఏ నరసింహులును దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ హత్య కోసం వాడిన జిలెటిన్ స్టిక్స్ ఎక్కడి నుండి వచ్చాయో తెలుసుకునేందుకు మైనింగ్ జరుగుతున్న ప్రాంతాలలో గత మూడు రోజులుగా పోలీసులు తనిఖీలు చేస్తున్న సమయంలో పేలుడు పదార్థాలు, జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రో డిటోనేటర్లు సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీనాయక్ పర్యవేక్షణలో ఆర్‌కె వ్యాలీ సీఐ నాగరాజు, వేముల ఎస్సై ప్రవీణ్‌కుమార్, వేంపల్లె ఎస్సై రంగారావు అక్రమ మైనింగ్ చేయుటకు జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రో డిటోనేటర్లు ఉపయోగిస్తున్నారన్న సమచారాం మేరకు వేముల గ్రామ పరిధిలోని సర్వే నంబరు 606/పి నందు వంకదార కిరణ్‌కుమార్‌కు సంబంధించిన మైనింగ్ వద్దకు వెళ్లి అక్కడ తనిఖీలు చేయగా ఎటువంటి అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలైన 539 జిలెటిన్ స్టిక్స్, 150 ఎలక్ట్రో డిటోనేటర్లు కలిగి ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకుని వంకదార కిరణ్‌కుమార్‌ను, అన్నారెడ్డి బాలగంగిరెడ్డిలను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగరాజు తెలిపారు.

## రాజంపేటలో భారీ వర్షం

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 03, ప్రభాతవవార్త :**

రాజంపేటలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. రాత్రి 7గంటలకు ప్రారంభమై వర్షం గంట పాటు ఎడతెరిపి లేకుండా కురిసింది. సుమారు 4సెంటీ మీటర్ల వర్షం కురిసినట్లు తెలుస్తోంది. 9:00 వరకు కూడ వర్షం పడుతూనే ఉంది. ప్రధానంగా ఉరుములు మెరుపులతో జనం బెంబేలు ఎత్తారు. గత కొంతకాలంగా వర్షం లేక వాతావరణం వేడెక్కి అల్లాడిపోతున్న జనానికి బారీ వర్షంతో ఊరట లభించింది. ఒక్కసారిగా వాతావరణం చల్లాగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వేసవి కాలం లాగ ఎండ తీవ్రతను చూసిన జనం ఒక్కసారిగా వాతావరణం చల్లగా మారి వర్షం పడటంతో సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు రైతులు ఈశాన్య రుతుపవణాలు నిష్కరింమిచ రబీ సీజన్ ప్రారంభమై నైరుతీ రుతుపవణాలు ప్రవేశించి 3వ రోజే వర్షాలు పడటంపై హర్షం వ్యక్తం చేశారు. రబీ సీజన్ ప్రాంరభంలోనే వర్షం పడటం శుభసూచికంగా పేర్కొన్నారు.

**డిసెంబరు 31 నాటికి పూర్తయ్యే మరో వంద రోజుల పాలనపై**

## ప్రణాళికను సిద్ధం చేయండి

**రాయచోటి, అక్టోబరు 3, ప్రభాతవార్త:**



డిసెంబరు 31 నాటికి పూర్తయ్యే మరో వంద రోజుల పాలనపై ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఈ ఏడాది డిసెంబరు 31 నాటికి పూర్తి కానున్న మరో వంద రోజుల పాలనకు ంబంధించి చేయబోయే లక్ష్యాలను అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి జిల్లా అధికారి తన శాఖకు సంబంధించిన లక్ష్యాలను స్పష్టంగా, నిర్దిష్టంగా ఇవ్వాలని ఆదేశించారు. లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**రాయచోటి, అక్టోబరు 3, ప్రభాతవార్త:**



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అమెరికా నివాసులు లోకనాథ్‌రెడ్డి ఆర్థిక సహాయంతో రాయచోటి టౌన్‌లో గుడిసెలలో నివసిస్తున్న పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ శివారెడ్డి తెలిపారు. అనంతరం అమెరికా నివాసస్తులు లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లయన్ హరీష్ చంద్ర, లయన్ పవన్ కుమార్ నాయుడు, రెడ్డి కుమార్ పాల్గొన్నారు.

## ఉప్పరపల్లెలో వైభవంగా ప్రారంభమైన దసరా వేడుకలు



**సిద్దవటం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలం ఉప్పరపల్లిలో శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. పీఆర్‌బీ హ్యాండ్లూమ్ అధినేత తెదేపా నాయకులు పుత్త బాబు ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. దసరా ఉత్సవాలలో జరిగే వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉండాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఉన్న మా కూటమి ప్రభుత్వం తీసుకుపోయే సంక్షేమ పథకాల్లో దుర్గాదేవి ఆశీస్సులు ఉండాని మా రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన చేసే ప్రతి పనిలో కనకదుర్గమ్మ అమ్మవారి అనుగ్రహం తప్పకుండా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు, గ్రామ ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.

## వరిలో యాజమాన్య పద్ధతిపై రైతులకు అవగాహన

**సిద్దవటం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం టక్కోలి రైతు సేవా కేంద్రం మంగళవాండ్లపల్లి, కడపాయపల్లె గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు నాగరాజు ఐతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి మంగళ, బుధ వారాల్లో పొలం పిలిచింది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వరిలో ఆకుకు ముడత, పచ్చ దోమ, ఆకు నల్లి నివారణ చర్యలు తాగునీటి పరీక్ష ప్రాధాన్యత రైతులకు తెలిపారు. రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ధతల గురించి వివరించారు. వేరుశనగ పంటలో విశిష్ట రకాన్ని రబీలో నవంబరు 15 నుంచి డిసెంబరు 15 లోపు సాగు చేసుకోవాలని తెలిపారు. జింకులోపల నివారణకు జిలేటెడ్ జింక్ 2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అలాగే చౌడు భూములు యాజమాన్యం సాగునీటి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి రవమేష్‌రెడ్డి, వ్యవసాయ పరిశోధన ఊటుకూరు శాస్త్రవేత్త భాగవతప్రియ, రైతు సేవా కేంద్ర వ్యవసాయ సహాకులు వంశీ, ఫనీంద్ర, శివ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చిన్నక్క, సింగరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్ జయరాజు

**సిద్దవటం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన సిద్దవటం ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌ను గురువారం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆమోదించిన నతన మద్యం పాలసీ ప్రకారం ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలో 8 నూతన మద్యం దుకాణాలను ఏర్పాటు కావాలని ఆదేశించారు. అక్రమ మద్యం విక్రయిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలని ఆయన ఆదేశించారు. అట్లూరు, సిద్దవటం, ఒంటిమిట్ట గ్రామీణ ప్రాంతాల్లో మత్తు పదార్థాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, అసిస్టెంట్ సూపర్‌వైజర్ వినోద్‌కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా ముందస్తు వేడుకలు

**సిద్దవటం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన సిద్దవటం నలంద పాఠశాలలో గురువారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అటవీక్షేత్రాధికారి కళావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల పిల్లలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. సాంస్కృతిక మరియు నాటక ప్రదేశంలో చాలా సంప్రదాయంగా ఉన్నాయని ఫారెస్టు రేంజ్ అధికారి కళావతి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య, కోఆర్డినేటర్ శివ, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బాబు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

**ముద్దనూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండలం ఒంటిగారి పల్లెలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి గురువారం నాడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సాగు చేసిన ప్రత్తి, ఉల్లి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు పెట్టుకుంటే మంచి ఫలితం ఉంటుంది అని అన్నారు. అలాగే మోనోక్రోటోఫాస్ 1.6యమ్‌యల్ ఒక లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు. గులాబి రంగు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలని తెలిపారు. లార్విన్ అనే మందు 1.6గ్రాములు ఒకలీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని, ప్రతి రైతు పంట మార్పిడి చేయాలని, విత్తన శుద్ధి పాటించాలని కోరారు. సహజ సిద్ధ వ్యవసాయం పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేసుకుంటే మంచి ఆదాయం పొందవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహకుడు వెంకటరమణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామ సుధ, ముని భూపాలుడు మరియు గ్రామ నాయకుడు వై.సుదర్శన్ రెడ్డి, రమణా రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

వార్త కథనానికి స్పందన

## ప్రభుత్వ కార్యాలయాలపై జగన్ చిత్రాలు తొలగింపు

**ఖాజీపేట, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటిన ప్రభుత్వ కార్యాలయాలపై ఇంకా గత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రాలు దర్శనం ఇస్తుండడంపై బుధవారం 'వార్త' దిన పత్రికలో 'కూటమి ప్రభుత్వంలోనూ జగన్ చిత్రాలు' అను శీర్షిక కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన తెలుగు తమ్ముళ్లు కూనవారిపల్లె గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు రేషన్ డీలర్ రెడ్డిరి సుబ్బిరెడ్డి స్పందించి గ్రామంలోని ఆరోగ్య కేంద్రం రైతు భరోసా కార్యాలయాలపైన ఉన్న జగన్ చిత్రాలు కనిపించకుండా రంగు వేశారు. దీనిపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.




## సాయి తేజ పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**ఖాజీపేట, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**




ఖాజీపేట మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో గల సాయి తేజ హైస్కూల్ నందు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం పాఠశాల స్కూల్ కరస్పాండెంట్ రాజేశ్వరి హెడ్మాస్టర్ ఎస్ఎం బాషాల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం నెహ్రూ యువ కేంద్రం మరియు శ్రీ వీర బ్రహ్మేంద్ర ఆస్వామి ఆశ్రమం ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమం కింద సాయి తేజ హైస్కూల్ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సంధర్భంగా స్కూల్ కరస్పాండెంట్ రాజేశ్వరి మాట్లాడుతూ శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛత ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా అవగాహణ పెంపొందించాలని అన్నారు. హైస్కూల్ విద్యార్థులు తమ సహకారంతో పరిసరాలను శుభ్రం చేస్తూ, అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సామాజిక బాధ్యతను గమనించి, తమ దైనందిన జీవితంలో శుభ్రత పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని, పర్యావరణ హితాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్ పి.శంకర్ రెడ్డి, వెంకటరమణ, అభినయ్‌కుమార్, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సామాజిక అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం



**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**

సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ అభివృద్ధికి పాటుపడుతున్న స్వచ్ఛంద సంస్థలు ఎంతో కీలకమైనవని సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సెప్టెంబర్ 30న జిల్లా సర్వజన ఆసుపత్రి సందర్శణ సంధర్భంగా రాష్ట్రాన్ని 'ఆరోగ్య ఆంధ్రప్రదేష్' గా మార్చాలంటే స్వచ్ఛంద సంస్థలు కూడ తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మంత్రి పిలుపుమేరకు సంస్కృతి స్వచ్ఛంద సంస్థ తొలుతగా స్పందించి ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ విభాగానికి రెండు ఏసీలు, వైద్యుల సౌకర్యార్థం కార్యాలయ బెంచీలను ఆ సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఎన్నో సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటే సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులో కూడ మరిన్ని రంగాల్లో తమ సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని చెప్పారు. సత్యకుమార్ యాదవ్ లాంటి కార్యదరక్షత గల వ్యక్తి రాష్ట్రానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా రావడం ప్రజల అదృష్టం అన్నారు. ఆయన పిలుపు మేరకు తమ సంస్థ ఈ వస్తువులను ఆసుపత్రికి అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కుందా నాగరాజు, మధుసూధన్ బాబు, గురుకుమార్ రెడ్డి, ఒంటేరు భాస్కర్ రెడ్డి, హంసా ప్రతినిధి రాజా, శివ, షేక్‌షా వల్లి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు దసరా ఉత్సవాలు ప్రారంభం

**ముద్దనూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**



ముద్దనూరులో దసరా ఉత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం నాడు మొదటి రోజున ముద్దనూరు టౌన్‌లోని జమ్మలమడుగు రోడ్డులోని అమ్మవారి శాలలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం నందు ఉదయం 5:30 నిమిషాలకు పంచామృతాభిషేకం, 6:30 నిమిషాలకు వరుణ పూజ, శివాలయం దగ్గర 54కళషములతో నీరు తెచ్చి అమ్మవారికి అభిషేకం చేయడం జరిగింది. త్విగ్రహణం, కలశస్థాపన, 10గంటలకు గణపతి హోమం, 11గంటలకు మహానైవేద్యం, మహామంగళహారతి మరియు రాత్రి 7:30 నిమిషాలకు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శణం ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు, అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## చాపాడులో గాలి వాన భీభత్సం

**చాపాడు, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**



మండలంలో గురువారం సాయంత్రం గాలి వాన భీభత్సానికి చెట్లు, విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి నివాసాలలోని ఎలక్ట్రానిక్ వస్తువులు, టెలివిజన్లు, సన్ డైరెక్టర్, ఇన్వెర్టర్లు పనిచేయకుండా పోయినట్లు సమాచారం. చియ్యపాడు నుండి చాపాడు వెళ్లే రహదారిలో చెట్టు రోడ్డుకు అడ్డం పడటంతో ప్రయానికులకు అంతరాయం ఏర్పడింది. స్థానిక సర్పంచ్ శివప్రసాద్ చొరవతో అడ్డు తొలగించారు. మండల కేంద్రంలో చెట్లతోపాటు, విద్యుత్ స్థంబాలు నేలకు ఒరిగాయి.

## విద్యుత్ వైర్లు తగిలి టిప్పర్ దగ్ధం

**దువ్వూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులోని టీచర్స్ కాలనీ సమీపంలో గురువారం విద్యుత్ వైర్లు తగిలి టిప్పర్ దగ్ధం అయింది. వివరాలు ఇలా ఉన్నాయి..టీచర్స్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇంటికి ఇసుకను తీసుకువెళ్లి అన్‌లోడ్ చేసి రహదారిన పొవుచుండగా పైన ఉన్న విద్యుత్ వైర్లను డ్రైవర్ గమనించకుండా వెళ్లిపోవడంతో ఆ వైర్లు టిప్పర్ పై భాగాన తగిలి టైర్లకు చుట్టుకున్నాయి. వెంటనే టిప్పర్‌లో ఉన్న డ్రైవర్ దిగి పోయాడు. వైర్లు తగిలి టిప్పర్ పూర్తిగా దగ్ధం అయింది. సమీపంలో ఉన్న న్యాయవాది ఇమాంబాష ఈ సంఘటనను గమనించి విద్యుత్ అధికారులకు ఫోన్‌చేసి వెంటనే విద్యుత్‌ను నిలిపివేశాడు. అక్కడ సమీపంలో ఉన్న ఇద్దరు, ముగ్గురు టిప్పర్ వద్దకు నీళ్ల చల్లేందుకు ప్రయత్నించగా వారికి కూడ విద్యుత్ షాక్‌కు గురై దూరంగా ఎగిరిపడ్డారు. అక్కడే ఉన్న న్యాయవాది ఇమాంబాష చాకచక్యంతో విద్యుత్ నిలిపివేయించడంతో ఈ సంఘటనలో ఇద్దరి ప్రాణాలను కాపాడాడు. సంఘటన స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు.

## ప్రభుత్వం అందిస్తున్న ఉలవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 03, ప్రభాతవార్త :**

ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ఉలవలను సద్వినియోగం చేసుకోవాలని విఎఎ పరిమళ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిధిలోని కస్తూరిరాజుగారిపల్లె పంచాయతీలో స్థానిక నాయకులతో కలిసి గ్రామ రైతులకు ఉలవలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో ఉలవలను అందిస్తోందని, ఒక్కొక్క పది కేజీల సంచి ధర 175 రూపాయలు, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధక హరిత, సిద్ధక నాగిరెడ్డి, కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య, మాజీ సర్పంచ్ దేవానందరెడ్డి సిదద్దక వెంకట్రామిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## పట్టణాల్లో అసమ్మతి సెగ - పల్లెలో ప్రభుత్వం పై పగ

### ఇది రాజంపేటలో ఎంపీ మిధున్ రెడ్డికి చుక్కెదురు

**రాజంపేట,అక్టోబర్ 03,ప్రభాతవవార్త :**



2024 ఎన్నికల్లో గెలుపొందిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి కి గురువారం రాజంపేట పట్టణంలో ప్రజల నుంచి అసమ్మతి సెగ తగిలింది. గురువారం రాజంపేట మున్సిపాలిటి సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యేందుకు వచ్చిన ఆయన ముందుగా అన్నమయ్య జిల్లా వైసిపి అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్ నాథ రెడ్డితో కలసి విజయదశమి నవరాత్రి సందర్భంగా ముందుగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ సమావేశానికి హాజరు కావాలని ఉన్నా ఎంపీ మిధున్ రెడ్డి ఆలోచనలను తెలుగు దేశం నాయకులు, ప్రజలు, పసిగట్టారు. కార్యాలయం గేట్లు వేసి బైట నిలబడి ఎంపీ మిధున్ రెడ్డి గో బ్యాక్ అని తీవ్ర స్థాయిలో నినాదాలు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎంపీ మిధున్ రెడ్డిని మిన్సిపల్ కార్యాలయం వద్దకు రాకుండా ఆలయం నుంచే ఎమ్మెల్యే అమర్ నాథ రెడ్డి ఎస్టేట్ అయిన అకేపాటికి పంపించారు. రాజంపేట పట్టణంలో అసమ్మతి సెగలు తగలడంతో ఎంపీ ఆకేపాడు అమర్‌నాథ రెడ్డి ఎస్టేట్‌లో విలేఖర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కడ జరిగిన నిరసనకు బదులుగా ప్రభుత్వం పై ప్రజా సమస్యల పట్ల వ్యవహరిస్తున్న తీరును తీవ్ర స్థాయిలో ఖండించారు. వరదలకు కొట్టుకు పోయిన అన్నమయ్య డ్యాం పనులలో వైసిపి ప్రభుత్వం యుద్ద ప్రతిపదికన నిధులు మంజూరు చేసి కాంట్రీట్ డ్యాం కట్టేందుకు 25శాతం పనులకు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ పనులను చేపట్టి పూర్తి స్థాయిలో ప్రభుత్వం పూర్తి చేసి ప్రజలకు అన్ని విధాలుగా సహకరించాలని ప్రభుత్వ విధి విధానాలపై ఆయన విరుకుచుపడ్డారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అమర్ నాథ రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## విగ్రహావిష్కరణకు తరలిన వడ్డెరులు

**గాలివీడు, అక్టోబర్ 3(ప్రభాతవార్త):**



విశ్రాంత ప్రిన్సిపాల్, రాయచోటి మొట్టమొదటి మున్సిపల్ ఛైర్మన్ వీరభద్రయ్య విగ్రహ ఆవిష్కరణకు మండల వడ్డెర సంఘం నాయకులు భారీగా తరలివెళ్లారు. గురువారం మాధవరం గ్రామం వడ్డెపల్లెలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వడ్డెర కులగురువు సిద్ది రామేశ్వరస్వామి(చిత్రదుర్గ పీఠాధిపతి, కర్ణాటక) చేతుల మీదుగా వీరభద్రయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల వడ్డెర సంఘం నాయకులు హాజరై వీరభద్రయ్య కుమారుడు ప్రముఖ వైద్యులు డా.లక్ష్మీప్రసాద్‌ను కలిసి విగ్రహావిష్కరణ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు నాగేశ్వరరావు, బండల శ్రీనివాసులు, వీరరాఘవులు, జగన్నాథం, బాలాజీ, ఆంజనేయులు, వీరాంజనేయులు, రామేశ్వర, పద్మనాభయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## టీవీ 5 అధినేతను కలిసిన తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**



17వ వార్షికోత్సవం సందర్భంగా టీవీ 5 అధినేత బి.ఆర్. నాయుడును గురువారం తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈయన వెంట యువ నాయకులు శ్రవణ్‌రాజ్‌రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సంబరాలకు ఎన్నికైన గాంధీనగర్ స్కూలు విద్యార్థులు



**కడప వైద్యవిభాగం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఎంసీహెచ్ఎస్ గాంధీ నగర్ విద్యార్థులు కడప మండలంలో మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయి సంబరాలకు ఎన్నిక కావడంతో గర్వంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పకుమారి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# గిరిజన బిడ్డ.. ఐఐటి సాధించింది !




జెఇఇ.. ప్రతిష్ఠాత్మక కళాశాలల్లో ఇంజినీరింగ్ ప్రవేశానికి నిర్వహించే ప్రవేశపరీక్ష. దీనికి దేశవ్యాప్తంగా లక్షల్లో పోటీపడతారు. అందుకే చాలామంది ప్రత్యేకంగా కోచింగ్ తీసుకుంటారు. అయినా వెనకబడే వారెందరో! అలాంటిది ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివీ .. ఐఐటి బాంబేలో సీటు సాధించింది..బానోతు నవ్య !

ఖమ్మం జిల్లా కూసుమంచి మండంలోని గగబండ తండా నవ్యది. అమ్మానాన్నలు మోతీలాల్, సరోజ. ముగ్గురు సంతానంలో నవ్య పెద్దది. వీళ్లది వ్యవసాయంపై ఆధారపడి బతికే గిరిజన రైతు కుటుంబం. స్థానిక మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి వరకు చదివింది నవ్య. అదీ తెలుగు మాధ్యమంలో! ఉన్నత పాఠశాల కోసం 3కి.మీ. దూరంలోని మండల కేంద్రానికి వెళ్లాలి. అమ్మానాన్నలు చదువుకోలేదు. ఆర్థిక పరిస్థితీ అంతంతమాత్రమే. అయినా నవ్య ఆసక్తిని కాదలనలేదు. అయితే అయిదు నుంచి ఆంగ్లమాధ్యమం. కాస్త తడబడినా పట్టుదలగా చదివి పదో తరగతిలో 9.5 గ్రేడ్ సాధించింది. ఆపై వికారాబాద్ జిల్లా పరిగిలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ఎంపిసి విభాగంలో చేరింది. ఇకనకడా 964 మార్కులు సాధించింది. అతేకాదు ప్రతిష్ఠాత్మక జెఈఈ ప్రవేశపరీక్షలో ర్యాంకు సాధించి, ఐఐటి బాంబేలో సీటునీ సాధించింది.

'కళాశాలలో పాఠాలే కాదు.. జెఈఈకి సంబంధించిన శిక్షణనీ ఇచ్చారు. రెండిటికీ ప్రాధాన్యమిస్తూ వచ్చా. ఇంటర్ పరీక్షలు అయ్యాక పూర్తిగా జెఈఈపైనే దృష్టిపెట్టా. సన్నద్ధతకే 16 గంటలు కేటాయించా. లెక్చరర్లు నేర్పిన మెలకువలూ సాయపడ్డాయి. కాబట్టే, ఎస్టీ విభాగంలో 1251వ ర్యాంకు సాధించా. ఈ క్రమంలో ప్రధానాచార్యులు సమతి ప్రోత్సాహాన్ని మర్చిపోలేను. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) బాంబేలో సీటొచ్చింది. మెటలర్జికల్ ఇంజినీరింగ్ అండ్ మెటీరియల్ సైన్స్ ఎంచుకున్నా. మారుమూల గిరిజన అమ్మాయిని ఇక్కడివరకూ వెళ్లడం, నాన్న నమ్మకానినన నిలబెట్టడం ఆనందంగా ఉంది. అయితే నా లక్ష్యం మాత్రం ఐఎఎస్ అవ్వడం' అని చెప్పుకొచ్చింది నవ్య.

## భూ సమస్యపై న్యాయం చేయండి

### తహశీల్దార్‌కు బాధితుడు విన్నపం



**మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
తాతల కాలం నుంచి తమ కుటుంబసభ్యుల ఆదీనంలో ఉంటూ వారసత్వంగా వచ్చిన భూమిని కొందరు నకిలీ పత్రాలతో ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితుడు చుండుపల్లి నాగేంద్రబాబు తహశీల్దార్ ఖాజాబీకి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు దారుని వివరాల మేరకు ఇలా వున్నాయి. పట్టణ సమీపంలోని రెడ్డీస్‌కాలనీ ఎక్స టెన్షన్‌లో భూమి తన ముత్తాత చుండుపల్లి గంగులప్ప పేరున ఢీఫారం పట్టా, పాసుపుస్తకాలు ఉన్నాయన్నారు. అయితే ఈ భూమికి సంబంధించి చుండుపల్లె రెడ్డప్ప అనే వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమించేందుకు యత్నిస్తున్నాడన్నారు. దీంతో తాము కోర్టును ఆశ్రయించి డాక్యుమెంట్లు సమర్పిస్తే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. వీరితో పాటు తిరుపతికి చెందిన మరికొందరు నకిలీ పత్రాలు సృష్టించి భూమిని కాజేసేందుకు యత్నిస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు విచారించి భూ సమస్యపై న్యాయం చేయాలని కోరారు. 1960నుంచి ఈ భూమి తమ ఆదీనంలో ఉందన్నారు. ఈ భూమిలో ఇటీవల తాను నివాసం ఉండేందుకు షెడ్డు నిర్మించుకొన్నట్లు వారసుడు నాగేంద్రబాబు తెలిపాడు.

## ఆయుస్మాన్ భారత్‌తో ప్రజలకు లబ్ది

### సంఘం అధ్యక్షులు కంచెర్ల శ్రీనివాసులు


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
ఆయుస్మాన్ భారత్ పథకంతో మాజీ సైనికులకు అనేక సదుపాయాలు పొందవచ్చునని మాజీ సైనికుల సంఘం డివిజన్ అధ్యక్షులు కంచెర్ల శ్రీనివాసులునాయుడు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా దేశంలోని ప్రజలందరికి ప్రధానమంత్రి ఆరోగ్యరక్ష కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈకార్డు పొందిన ప్రతి పౌరునికి ఐదులక్షల రుపాయలు వరకు ఉచిత వైద్యసదుపాయం పొందవచ్చునన్నారు. ఏడాదిపాటు ఈకార్డును వినియోగించుకోవచ్చునన్నారు. ఏడాదికొక్కసారి ఈ కార్డును పునరుద్దరణ చేసుకోవాల్సి వస్తుందన్నారు. సచివాలయంలో ఉన్న ఈ కార్డులను ప్రజలకు అందజేసి ఉచిత వైద్యసదుపాయం పొందేందుకు మండల ప్రజాపరిషత్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్బంగా మండల పరిషత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు


అమ్మవారు

**మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో వెలసియున్న శ్రీ చౌడేశ్వరీ దేవస్తానం నందు నవరాత్రి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం అమ్మవారిని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ నెల 12 వ తేది వరకు చౌడేశ్వరీ దేవస్థానంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని ఆలయ కమిటీసభ్యులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు అమ్మవారు భక్తులకు పసుపు అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తాదులందరూ చౌడేశ్వరీ దేవస్థానంకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాలని తెలిపారు. అల్పాహారం దాతలు చిన్నరెడ్డయ్య, నగేష్‌లను ఆలయ దర్మకర్తలు సత్కరించారు.

## జవహార్ నవోదయ
## పాఠశాలకు ప్రహారీగోడ మోక్షం ఎప్పుడో

### స్కూల్‌లోకి వస్తున్న విషసర్పాలు, శునకాలు
### ప్రహారీగోడ నిర్మాంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు వినతి


ముళ్ళకంపలు ఉన్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
పుంగనూరు రోడ్డు వలసపల్లె గ్రామ పంచాయితీలోని ఉన్న జవహార్ నవోదయ పాఠశాలకు ప్రహారీగోడ లేనందున విద్యార్థులు, అధ్యాపకులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాల చుట్టూ అడవులు, కొండలు గుట్టలు ఉండడంతో విషసర్పాలు, శునకాలు పాఠశాలలోకి ప్రవేశిస్తున్నాయి. దొంగల బెడద కూడా అధికంగా ఉంది. ప్రహారీగోడ లేనిందున నవోదయ పాఠశాలలో చదువుతన్న విద్యార్థులకు రక్షణ లేకుండా పోతోంది. రాత్రుల్లో అగంతుకులు పాఠశాలలోకి ప్రవేశించే అవకాశం ఉంది. దీని వల్ల అనుకోన పనరిణామాలు జరుగుతాయని పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేస్తున్నారు. గత అనేక సంవత్సరాలుగా ప్రహారీగోడ నిర్మించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు విన్నవించిన ప్రయోజనం లేకపోతుంది. గతంలో ఒక వైపు ఉన్న గోడను తొలగించడంతో సమస్యగా మారింది. పాఠశాలలో మైదానం చుట్టూ ప్రహారీ గోడ లేక రాత్రి రాతిబండలను నాటి వదిలేశారు. దీని వల్ల సర్పాలు, కుక్కలు, దొంగలు లోపలికి ప్రవేశించిపే అవకాశం కలుగుతోంది. కావున ప్రహారీ గోడను నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

## రైతులను చైతన్యపరిచేందుకు




**కలికిరి, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
వ్యవసాయ శాఖ నుంచి వ్యవసాయంపై రైతులను చైతన్య పరిచేందుకే రాష్ట్ర ప్రభుత్వం రైతులను చైతన్య పరిచేందుకే పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవాయాధికారిణి జీఆర్ మమతారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పత్తేగడ పంచాయతీలలో స్థానిక సర్పంచులు ఎ.రెడ్డిరామ్, కె.రెడ్డమ్మ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వ్యవసాయాధికారిని మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయశాఖ తరుపున అమలవుతున్న కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎ.రెడ్డిరామ్, కె.రెడ్డమ్మ, జిల్లా వ్యవసాయాధికారి అశోక్‌రెడ్డి, కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త పీరూసాహెబ్, హార్టికల్చర్ అసిస్టెంట్లు రోషన్ ఆరా, సాయిలోకేష్, ఏఈవోలు నాగరాజు, రమేష్, పంచాయతీ కార్యదర్శులు గాయత్రి, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కలికిరి, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
మండలంలో నేరాల నియంత్రణపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఎం.ఆర్.కృష్ణమోహన్ పోలీసులను ఆదేశించారు. గురువారం కలికిరి పీఎస్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కేసులకు చెందిన రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా డీఎస్పీ మాట్లాడుతూ రాత్రి వేళల్లో గస్తీలు ముమ్మరం చేసి చోరీలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ట్రాఫిక్‌పై రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**గాలివీడు, అక్టోబర్ 3(ప్రభాతవార్త):**
మండలంలోని గోపనపల్లె గ్రామం శ్రీ ఇరుగులమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్న వరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దసరా సందర్బంగా 9 రోజుల పాటు వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారు. అందులో భాగంగా గురువారం గోపనపల్లె గ్రామం పూజారివాండ్ల పల్లెలో వెలసిన ఇరుగులమ్మ ఆలయంలో అర్చకులు నాగఫణికిశోర్‌శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారు శైలపుత్రి అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పర్వదినం సందర్భంగా అమ్మవారి ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు క్యూ కట్టారు.

## రూ.30లక్షలు ప్రమాద బీమా చెక్కు అందజేత



**కడప క్రైం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
కమలాపురం పీఎస్‌లో విధులు నిర్వహిస్తూ జులై 6న రామాపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన హోం గార్డు పి.ఆంజనేయులు నాయక్ కుటుంబానికి రూ.30లక్షలు ప్రమాద బీమా మొత్తాన్ని చెక్కు రూపంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు జిల్లా పోలీసు కార్యాలయంలో హోంగార్డు తల్లి ధార్మికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ హోంగార్డు కుటుంబం యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించి హోంగార్డు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్సై వెంకటేశ్వర్లు, యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 555 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత



**పెండ్లిమర్రి, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
ఆపరేషన్ మొబైల్ షీల్డ్ కింద కడప జిల్లా సైబర్ క్రైం పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్‌వర్క్ నిఘా, మరియు డేటా విశ్లేషణా పద్ధతులు ఉపయోగించి భారీ మొబైల్ ఫోన్‌లు రికవరీ ఆపరేషన్‌లో సఫలమయ్యారని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా మొత్తం 555 మొబైల్‌ఫోన్లు రికవరీ చేయబడిందని వీటి విలువ సుమారు రూ.1.8 కోట్లు ఉంటుందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. మొబైల్స్ కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అలాగే సెకెండ్ హ్యాండ్ ఫోన్లు కూడా కొనేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు, సలహాలు చేశారు. సైబర్ క్రైం మోసాలకు గురైతే వెంటనే డయల్ 1930ను సంప్రదించాలన్నారు.

## మండల పరిషత్‌లో నలుగురు బదిలీ

**తంబళ్లపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాలయం నుంచి నలుగురు అధికారులు బదిలీపై వెళ్లారు. ఎంపీడీవో సురేంద్రనాథ్ తొట్టంబేడుకు, ఏవో ఆనంద్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ వివేకానంద కొత్తకోట మండలం, టైపిస్ట్ కళావతి కురబలకోట మండలానికి బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా గురువారం తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాలయం మరియు సచివాలయ ఉద్యోగులు వారిని ఘనంగా సత్కరించారు. ఎంఈవో త్యాగరాజు, ఈఓఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, ఏపీవో అంజనప్పలు తంబళ్లపల్లె మండల అభివృద్ధికి వారు చేసిన కృషిని కొనియాడారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మండల అభివృద్ధిలో కార్యాలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించిన తీరు మరువలేమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సోమేశ్వర స్వామి పండగ



**తంబళ్లపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండల కకేంద్రం సాలెవీధిలో వెలసిన శ్రీ సోమేశ్వర స్వామి పండగ గురువారం స్థానిక భక్తులు వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు స్వామి వారికి తులసి పూజ, మారేడు దళ పూజ, ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా శివనామస్మరణతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కేంద్రంలోని వందలాది మంది భక్తులు, మహిళలు హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొని సోమేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## చారిత్రాత్మకమైన క్రీడా స్థలాన్ని ధ్వంసం చేయకండి

**తంబళ్లపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండల కేంద్రం నడిబొడ్డులో దశాబ్దాల క్రితం టీఎన్ కుటుంబం పాత కాలేజీ మైదానంలో క్రీడల నిమిత్తం బ్యాడ్మింటన్ కోర్టు ఏర్పాటు చేశారు. ఈ క్రీడా మైదానాన్ని ధ్వంసం చేసి అందులో పౌరసరఫరాల గోడౌన్‌కు రోడ్డు వేయాలని కాంట్రాక్టర్ ప్రయత్నిస్తున్నాడు. ఈ విషయమై తంబళ్లపల్లెకు చెందిన యువత తీవ్రంగా స్పందించారు. గురువారం స్థానిక తహసీల్దారు హరిప్రసాద్‌కు ఈ మైదానానికి ఘనమైన చరిత్ర ఉందని వాటి వివరాలు తహసీల్దారుకు వివరించి వినతిపత్రం సమర్పించారు. ఈ మైదానాన్ని ధ్వంసం చేయొద్దని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మణి, చంద్రశేఖర్, బాలకృష్ణ, రవి, రెడ్డి గణేష్, యూత్ సభ్యులు శంకర, జనార్ధన, శ్రీకాంత్, ప్రసాద్, నవీన్, సుజన్, తరుణ్, శేషు తదితరులు పాల్గొన్నారు.



## తొలగించిన ఉద్యోగులను
## తిరిగి తీసుకోవడం హర్షణీయం



**వేంపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త ః**
విశాఖ ఉక్కు కర్మాగారంలో ఇటీవల తొలగించిన 4290మంది ఉద్యోగులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకుంటామని యాజమాన్యం లిఖితపూర్వకంగా రాసి ఇవ్వడం హర్షణీయమని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ విజయం, వైఎస్ షర్మిళారెడ్డి విజయం అన్నారు. తొలగించిన వారిని 48గంటల్లోపు తిరిగి విధుల్లోకి తీసుకోకుంటే నిరాహార దీక్ష చేస్తానని షర్మిళారెడ్డి ప్రకటించడం, కార్మికుల సమిష్టి పోరాటంతో యాజమాన్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చాయన్నారు. పవన్ కల్యాణ్ దీక్ష, సభ హాస్యాస్పదం అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం చెత్తపన్నును రద్దు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆ సాకుతో రాష్ట్రాన్ని చెత్తాంధ్రప్రదేశ్‌గా మార్చవద్దని ఆయన తెలిపారు. ఇప్పటికైనా మాటలు కట్టిపెట్టి చేతల్లో స్వచ్ఛఆంధ్రప్రదేశ్‌కు కృషి చేయాలని ఆయన కోరారు.

## జేసీ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న ఈవో



**వేంపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త ః**
వేంపల్లె పట్టణంలో ప్రైవేటు స్థలంలో ఉన్న కూరగాయల మార్కెట్‌ను రైతు బజారులోకి మార్చాలని జిల్లా సంయుక్త అధికారి అదితిసింగ్ ఇచ్చిన ఆదేశాలను వేంపల్లె గ్రామ పంచాయతీ ఈవో బేఖాతరు చేస్తున్నారని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ ఆరోపించారు. గురువారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడే రైతు తాను పండించిన పంటను దళారులకు కాకుండా నేరుగా వినియోగదారులకు అమ్ముకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.1.20కోట్లు వెచ్చించి రైతుబజారును నిర్మించిందన్నారు. అయితే ఇక్కడ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతుబజారు ప్రారంభానికి నోచుకోకపోవడంతో ఆగస్టు 18న భాజపా, రైతులతో కలిసి రైతుబజారును ప్రారంభించాలని కోరుతై నిరసన చేపట్టామన్నారు. దీంతో జిల్లా జాయింట్ కలెక్టరు స్పందించి కూరగాయల కోసం రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను విచారించి రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఉన్న రైతు బజారును త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ ఆదేశాలను రైతు బజారు ఈవో రుచిత పంచాయతీ అధికారికి ఇవ్వబోతే ఆయన నాకు ఇవ్వవద్దు నాకు డీపీవో కార్యాలయం నుండి పంపుతారు. అంత వరకు నాకు రైతు బజారు విషయం చెప్పవద్దని అన్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు జోక్యం చేసుకని రైతుబజారు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబరు కె.రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.సునీల్‌కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దశరథ, మునగల చంద్ర, చరణ్, జనసేన నాయకులు సొక్కం మల్లికార్జున, దేవా, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలు ప్రారంభం



**పీలేరు, అక్టోబరు 03 ప్రభాతవార్తః**
నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలో ని గండబోయినపల్లెలో వెలసిన శ్రీసత్యమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమైయ్యాయి. శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటిరోజు పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి శ్రీసత్యమ్మ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆలయానికి రాగానే ఆలయ కమిటీ ఛైర్మన్ పులి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మేళతాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. శాసన సభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈఏడాది దసరా ఉత్సవాలు గతంలో ఎన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగా నిర్వాహకులు సత్యనారాయణరెడ్డి నిర్వహిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు తెదేపా ప్రముఖ నాయకులు కంభం నిరంజన్‌రెడ్డి, కలికిరిమాజీ సర్పంచి నల్లారి లక్ష్మీకరరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకుమార్‌రెడ్డి, గండబోయినపల్లె సర్పంచి గుర్రప్ప, శేషకుమార్‌రెడ్డి, ఎంపీడీఓ, మనోహర్‌రాజు, స్థానిక సచివాలయ సిబ్బంది స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియలో బడులు,
## ప్రార్ధనా స్థలాలకు దుకాణాలు దూరంగా ఉంచాలి



**పీలేరు, అక్టోబరు 03 ప్రభాతవార్తః**
రాష్ట్రంలో మద్యం షాపులకు సంబంధించి ప్రభుత్వం టెండర్లు ఇవ్వడం జరిగింది. ఈనేపథ్యంలో మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియలో బడులకు, ప్రార్ధనాస్థలాల నుంచి దుకాణాలను దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సుబ్బారెడ్డికి ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ ఆద్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అమతతేజ మాట్లాడుతూ మద్యం దుకాణాలు బడులకు, ఆలయాలకు, మసీదులకు, చర్చిలకు దూరంగా ఉంచాలని విన్నవించారు. ఈటెండర్ల ప్రక్రియలో ఖచ్చితమైన నిబంధనలు పెట్టి పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల భవిష్యత్తు దష్ట్యా వీటికి దూరంగా మద్యం షాపులు ఉండేలా చర్యలు తీసుకోవాలి, వాటి పవిత్ర ప్రదేశాల సమీపంలో మద్యం షాపులు ఉండడం అవసరమైన తగాదాలు అంతరాయాలు సష్టించే అవకాశం ఉందని తెలియజేశారు. కావున మా విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ప్రజల సంక్షేమం దష్ట్యా తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ఈకార్యక్రమంలో సాయి సంపత్‌కుమార్, యూసఫ్, చాంద్‌బాసా, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**పీలేరు, అక్టోబరు 03 ప్రభాతవార్తః**
నియోజకవర్గంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం, శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ ఆలయంలో, చీనేపల్లె యల్లమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అమ్మవార్లను బాలత్రిపుర సుందరిదేవి అలంకరణలో ప్రత్యేకంగా అలంకరించి అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కపకు పాత్రులైయ్యారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఆక్రమ నిర్మాణాల తొలగింపు



**బద్వేలు, అక్టోబర్ 03 (ప్రభాతవార్త ):**
పట్టణంలోని గాంధీనగర్ సచివాలయం పరిధిలోని ఎన్‌జీవో కాలనీలో నాలుగు ఆక్రమిత నిర్మాణ రేకుల షెడ్డులను గురువారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు స్థలాలలో వివాదాలు, కోర్టు కేసులు, నకిలీ పత్రాలు వంటివి అధికమైన నేపథ్యంలో చిన్న చిన్న రేకుల షెడ్డులు వేసి ఒకే ఇంటికి నలుగురు, ఐదుగురు ఇంటి పన్నులకోసం రావడం జరుగుతోందని దీనిని దృష్టిలో ఉంచుకు అక్రమ నిర్మాణాలను తొలగింపునకు రంగం సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు రాత్రికి రాత్రే డీకేటి స్తలాలలో అనుమతులు లేని కట్టడాలు నిర్మిస్తే తొలగిస్తామని ఘాటుగా సూచించారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని. కావున సదరు స్థలం యొక్క పత్రాలు రెవెన్యూ వారిచే ధృవీకరించిన పురపాలక అధికారుల అనుమతితో మాత్రమే నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారులు టీపీవో, టీపీబీఓ, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలి

**బద్వేలు, అక్టోబర్ 03 (ప్రభాతవార్త ):**
విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యనందించి వారి భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా విద్యాబోధన అందించినపుడే వారు ఉన్నత శిఖరాలకు చేరగలరని బిజివేముల వీరారెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ, తెలుగుదేశం పార్టీ నాయకులు రితేష్‌రెడ్డి అన్నారు. బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల స్థాపించి నేటికి 44వసంతాలు పూర్తి చేసుకుని 45వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కళాశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకులు బిజివేముల వీరారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించడం నేటి కాలానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ రామలక్ష్మిరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి, బిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌సుందర్‌తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ వేడుకలలో విద్యార్థిని, విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిచేశారు.

## ఆటో ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**గాలివీడు, అక్టోబర్ 3(ప్రభాతవార్త):**
మండలంలోని నూలివీడు పంచాయతీ కుమ్మరపల్లె కట్ట మీద గురువారం సాయంత్రం జరిగిన నాలుగు చక్రాలు ఆటో ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలలోకి వెళ్లితే.. చీమలచెరువుపల్లె పంచాయతీ కొప్పలవాండ్లపల్లెకు చెందిన కాలువపల్లి రఘునాథ్‌నాయుడు, నవీన్, అవినాష్ అనే ముగ్గురు గురువారం సాయంత్రం కుమ్మరపల్లెకు వెళ్తున్న సమయంలో కుమ్మరపల్లి నుంచి వస్తున్న నాలుగు చక్రాలు ఆటో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నదని తెలిపారు. ఈ ప్రమాదంలో రఘునాథనాయుడుకు నడుములు దెబ్బతినగా నవీన్‌కు కాలు విరిగిందని అవినాశ్ తలకు దెబ్బ తగిలినట్లు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించి ఆ వాహనంలో ముగ్గురునీ రాయచోటి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేసుకుని కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రఘునాథనాయుడు వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

## గ్రామాలలో అడవుల పరిరక్షణ పై కళా ప్రదర్శన



**మైదుకూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**
కడప జిల్లా మైదుకూరు మండలంలో పి.వి సందీప్ రెడ్డి(ఐ.ఎఫ్.ఎస్), డిస్టిక్ ఫారెస్ట్ ఆదేశాల మేరకు అక్టోబర్ 02 నుండి 08 వరకు వన్యప్రాణి వారోత్సవాలు లో భాగంగా ఒనిపెంట రేంజ్ పరిధిలోని గంగాయపల్లె మరియు కరుణగిరి గ్రామాలలో వన్యప్రాణుల ప్రాముఖ్యత గురించి అడవుల పరిరక్షణ గూర్చి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.అన్వర్ హుస్సేన్, బి.సురేఖ, లింగారెడ్డి, కె.రామ్మోహన్, సురేంద్ర, సి.వి రామయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

## ఘనంగా మొదలైన దసరా మహోత్సవాలు



**మైదుకూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**
మైదుకూరు పట్టణంలో నంద్యాల రోడ్డు అమ్మవారి శాల యందు మొదటి రోజు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఘనంగా మొదలైన దసరా మహోత్సవాల్లో మొదటి రోజు కార్యక్రమాలు తెల్లవారుజామున సుప్రభాత సేవ, మూలవిరాట్ కు పంచామృత అభిషేకం, అమ్మవారి శాలలో హోమాధి కార్యక్రమం, చండీ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా విద్యుత్ కాంతులతో శ్రీ కష్ణదేవరాయలు సర్కిల్ నాలుగు రోడ్డు యందు విద్యుత్ కాంతులతో అమ్మవారు భక్తులను ఆకట్టుకుంటుంది. ఆర్యవైశ్యులు పట్టణ ప్రజలు అమ్మవారిని పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

## కలిసి కట్టుగా పనిచేద్దాం
## పంచాయతీని అభివద్ధి చేద్దాం

**పీలేరు, అక్టోబరు 03(ప్రభాతవార్త)ః**
అందరం కలిసికట్టుగా పనిచేద్దానం మేజర్ గ్రామ పంచాయతీని అన్ని రంగాలలో అభివద్ధి చేద్దామని సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా వార్డు మెంబర్లు ఉదయ్‌కుమార్, విక్టరి వెంకటరమణారెడ్డి, శ్రీనాథరెడ్డి, సుకన్య తదితరులు మాట్లాడుతూ పీలేరు గ్రామ పంచాయతీలో నిరుపయోగంగా ఉన్న ఫాగింగ్ యంత్రాన్ని వినియోగం లోకి తీసుకువచ్చి దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని కోరారు. పీలేరులో దోమల బెడద ఎక్కువైందని దోమల నివారణకు ఫాగింగ్, పలు ప్రాంతాలలో వీధి లైట్లు, తాగునీటి సమస్య డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని ఇవన్నీ కూడా పరిష్కరించాలని కోరారు. తాగునీటి కోసం మినలర్ వాటర్ ప్లాంట్లు వివిధ రకాల సమస్యలతో మూతపడుతున్నాయి. అవి పూర్తిగా పాడవకముందే వాడుకలోకి తీసుకురావాలన్నారు. స్పందించిన ఈఓ గురుమోహన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలన గాడి తప్పిందని నేను బాధ్యతలు తీసుకున్న తరువాత పాలనను గాడిలో పెట్టి అభివద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గతంలో గ్రామ పంచాయతీలో జరిగిన వివిధ అభివద్ధి పనులకు రూ.3.29కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. అయితే ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.71 లక్షలు వచ్చాయని, జనరల్ ఫండ్ రూ.21,63,000 ఉందని ఈవిషయాన్ని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి దష్టికి తీసుకెళ్లామని వారి ఆదేశాల మేరకు గతంలో పనులు చేపట్టిన వారికిదశల వారిగా బిల్లులు చెల్లిస్తామన్నారు. ఇటీవల తాగునీటికి గాను బోరు, మోటరు, పైపులైనుకు గాను రూ.7లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, త్వరలో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఈకార్యక్రమంలోశానిటరీ ఇన్స్‌పెక్టర్ రవికుమార్, వార్డుమెంబర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు

: మహాలక్ష్మి దేవాలయం నుంచి 102 కలశాలతో తరలివచ్చిన మహిళలు : అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
దసరా ఉత్సవాలలో భాగంగా గురువారం బద్వేలు పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి.సుబ్బారావు,గౌరవ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, రాచపూడి సాయిక్రిష్ణ సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ , ట్రెజరర్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్‌బాబు, వైభవ్ ప్రసాద్, ఉపాధ్యక్షులు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు తో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్య వైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో తెల్లవారు జామునుంచే వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు, భక్తి, శ్రద్ధలతో వాసవిమాత అమ్మవారిని తెల్లవారుజామునుంచే దర్శించుకుని తమభక్తిని చాటుకున్నారు.అనంతరం మహాలక్ష్మి దేవి ఆలయం నుంచి 102 కలశములతో పలువురు ఆర్యవైశ్య మహిళలు పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ గ్రామోత్సవంగా అమ్మవారిశాలకు చేరుకున్నారు. అమ్మవారి కళశాల వెంట కోలాటంతోపాటు పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అమ్మవారి కలశాలకు అడుగడుగునా మంచినీరు వారుపోసి తమ భక్తిని చాటుకున్నారు. అలాగే పగలు ఉభయదాతలుగా పేరూరు సుబ్రమణ్యం గారి కుమారుడు వెంకటసుబ్బారావు, సతీమణి సరస్వతమ్మ ,పేరూరు వెంకటసుబ్బారావు, సతీమణి సరస్వతమ్మ కుమారుడు పీవీఎస్.రామగుప్తా ,సతీమణి రమాదేవి, కుమారుడు భువనచంద్రగుప్త, కుమార్తె లక్ష్మి మధులిక కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.అలాగే రాత్రి జగజ్జనని కన్యకా పరమేశ్వరి దేవి నిజస్వరూప ఆలంకాలరంతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. దర్శనమిచ్చారు. అలాగే రాత్రి ఉభయదాతలుగా కీ.శే. పిండిసుబ్బరాయుడు మనవడు లక్ష్మి వృషికేశవ గుప్త, సతీమణినళిని భారతి కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు..ఈ కార్యక్రమంల ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా జనరల్ సెక్రటరీ దేవతి లలితతో పాటు పలువురు కమిటి సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శరన్నవ రాత్రి ఉత్సవాలు

**బద్వేలు, అక్టోబరు 3 (ప్రభాతవార్త ):**
పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో ఉన్న దుర్గమ్మ ఆలయంలో గురువారం శరన్నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిదిరోజులు జరిగే శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు కనకదుర్గమ్మదేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఎంతో ప్రసిద్ధి గాంచిన దుర్గమ్మ ఆలయంలో మొక్కులు తీర్చే అమ్మవారిగా పేరుగాంచారు. మొదటిరోజు అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అలాగే గుడి ఉత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటి సభ్యులు, సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, పబ్బతి చంద్రశేకర్, అశోక్‌కుమార్‌రెడ్డి, నాగభూషణం, సుబ్బరాజాలతోపాటు పలువురు కమిటి సభ్యులు ప్రత్యేక ప్రసాదాలు అందించారు.



## ప్రజాసేవలో ప్రభుత్వం : ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న దృశ్యం

**నిమ్మనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం గ్రామాభివృద్దికి పెద్దపీట వేసిందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. నిమ్మనపల్లె పంచాయితీలోని పెద్దరాజులపల్లె, తవళం పంచాయితీలోని గుంటావారిపల్లె గ్రామాల్లో నూతనంగా నిర్మించేందుకు సిసిరోడ్డకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నిమ్మనపల్లె సర్పంచ్ పాపులమ్మ దంపతులు ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేశారు. అనంతరం గ్రామీణులు పూలగుజ్జాలతో స్వాగతం పలికారు. అనంతరం ఉంటావారిపల్లెలో సిసిరోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఉంటావారిపల్లె నివాసి నారాయణ స్వగృహంలో ఎమ్మెల్యేకు తేనేటి విందు ఇచ్చారు. అనంతరం మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో ఇటీవల మృతి చెందిన అమీన్‌ఖాన్ కుటుంబాన్ని సందర్శించి మృతుని కుమారుడును ఓదార్చి అన్ని విధాల ఆదుకొంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, ఎంపిడిఓ రమేష్‌బాబు, ఏపిఓ రమేష్, కొండప్ప, సెక్రటరీ వెంకటరమణారెడ్డి, పార్టీ అధ్యక్షులు రమణ, పార్లమెంటరీ పార్టీ మీడియా కోఆర్డినేటర్ రాజన్న, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సుధాకర్‌రావు, పార్లమెంటరీ నాయకులు లక్ష్మన్న, మాజీ ఛైర్మెన్ శ్రీపతి, మాజి ఎంపిటిసి రాజ, మాజీ ఎంపిపిలు రెడ్డప్పరెడ్డి, రామక్రిష్ణ, మాజీ సర్పంచ్‌లు రమణ, రఫి,లక్ష్మన్న, రెడ్డప్ప, టిడిపి నాయకులు మండ్యవారిపల్లె కుమార్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చెన్నూ, దేవేంద్రరెడ్డి, నల్లగొండరెడ్డప్పరెడ్డి, ఖాషీం, విజయ్, చిన్నబాబు, చంద్రా, పుంగనూరు రెడ్డప్ప, జనసేన నాయకులు ప్రదీప్, బిజెపి నాయకులు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లె సచివాలయంతోపాటు పలు సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆకస్మిక తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. అలాగే సచివాలయంలోని వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి హౌసింగ్ లబ్దిదారులు ఎస్‌హెచ్‌జీలో రూ.35వేలుతీసుకుని కాంట్రాక్టర్‌కు ఇచ్చిన డబ్బులు వెనక్కు ఇవ్వాల్లని కమిషనర్‌ను కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు.అలాగే ఇంటి పన్నులు, నీటి పన్ను వసూలు వంటి వాటిపై ఆరాతీసి పలు సూచనలు ఇచ్చారు.

**వెంగమాంబనగర్‌లో అపరిశుభ్రతపై అవగాహన:**
పట్టణ పరిధిలోని వెంగమాంబనగ్ వీదిలో కుళాయి నీటి సరఫరాను పరిశీలించడంతోపాటు అక్కడ నీరు వృధా చేస్తూ వీధుల వెంట చెత్తవేస్తున్న వారికి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.తాగునీటి సమస్య చాలా వరకు అధిగమించామని మార్తోమానగర్ ట్యాంక్ తప్ప మిగతా ప్రాంతాలకు రోజు మార్చి రోజు నీటిని వదలడం జరుగుతుందన్నారు.

**సీమాంక్ ఆసుపత్రి ఆవరణ స్థల పరిశీలన:** అలాగే పట్టణంలోని సీమాంక్ ఆసుపత్రి ఆవరణలోని ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఎలాంటి ఆక్రమణలు జరగకుండా తగు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



## చిన్న పిల్లల రేషన్ బియ్యాన్ని జొన్నలుగా చిత్రీకరించిన అధికారులు



**కాశినాయన, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):**
కాశినాయన మండలం నర్సాపురం గ్రామంలో ఎస్సీ బాలుర ప్రభుత్వవసతి గృహంలో బుధవారం మధ్యహ్నా సమయంలో రేషన్ బియ్యాన్ని దళారులకు అమ్ముతున్న ఫోటోలను తీయడం జరిగింది.దీనిపై స్పందించిన అదికారులు గురువారం ఫుడ్‌ఇన్‌స్పెక్టర్‌చంద్రశేఖర్, ఆర్ఐ దక్షిణామూర్తి, వీఆర్వో సంటెయ్యలు అక్కడి పరిసరాలను పరిశీలించి అవి ఇన్న పిల్లలకు సంబంధించినబియ్యం కాదని జొన్నలుగా చిత్రీకరించడం సిగ్గుచేటని తక్షణమే దీనిపై కలెక్టర్ చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు పేర్కొన్నారు.

## భూకబ్జా దారులపై ఉద్యమాలకు సిద్దం కండి

**పెనగలూరు,అక్టోబర్03,ప్రభాతవవార్త :**
భూకబ్జా దారులపై ఉద్యమాలకు సిద్ధం కండి అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో రేవూరి కృష్ణయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మాక సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు క్రిష్ణప్ప జిల్లా అధ్యక్షుడె పండుగోల మణి హజరు కావడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ బంజరు భూములు అన్యాక్రాంతమయ్యాయని, బడా రాజకీయ నాయకులు భూ కబ్జా దారులు వందాలిది ఎకరాలు వారి కభంధ హస్తాల్లో నలుగుతున్నాయని వీటిని అర్హులైన దళిత గిరిజనులకు పంపిణీ చేయాలని లేని యడల వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని 11 మందిని ఎన్నుకోవడం జరిగింది. వీరిలో మండల అధ్యక్షుడిగా గుడిసె జయరామయ్య, ప్రధాన కార్యదర్శిగా రేవూరి క్రిష్ణయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆదినారాయణ, తిప్పన ప్రసాద్, జయరామయ్య, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో వైభవంగా దసరా ఉత్సవాలు





**బద్వేలు అర్బన్, అక్టోబర్3 ప్రభాతవార్త :**
పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో గురువారం ఆలయ కమిటి ధర్మకర్త ప్రొద్దుటూరు కిశోర్‌కుమార్, అధ్యక్షులు దేవతిసురేంద్ర,సెక్రటరీ ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, కమిటి సభ్యులు వేదపండితులు ఒరుగంటి సీతారామశాస్త్రి, ప్రసాద్ (అప్పి)తో పాటు పలువురి ఆధ్వర్యంలో తెల్లవారుజామునుంచే స్వామివారికి అభిషేకం, సహస్రనామార్చనతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. రాత్రి లలితాదేవి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. శాశ్వత ఉభయదాతలుగా ప్రొద్దుటూరు కిశోర్‌కుమార్, సతీమణి రాజేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీలు చిప్పగిరి ఆంజనేయులు, దేవతి సుధాకర్, ట్రెజరర్ దేవతి మల్లికార్జున,వైస్ ప్రెసిడెంట్లు ఓబుళశెట్టి చిన్న సుబ్బరాయుడు, తిరువీధి లక్ష్మణరావు, వడ్లపూటి నాగభూషణం, యువజన సంఘం అధ్యక్షులు చిన్నఇ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ సాయి కార్తీక్, గౌరవాధ్యక్షులు పత్తి సాయి పవన్, అడ్వయిజర్ మిట్టా సాయికుమార్, కొప్పురపు తరుణ్, ట్రెజరర్ ఒరుగంటి సాహస్ మిత్ర తో పాటు పలువురు పాల్గొని భక్తులకు ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు



**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**
రెండవ మైసూర్‌గా పేరుపొందిన ప్రొద్దుటూరులో శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీమత్ కన్యకాపమేశ్వరి దేవి అమ్మవారి ఆలయం నుంచి 102 మంది సుహాసినిలు కళాశాలతో శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చి వేద పటనములతో నవంగా తీర్థమును కన్యకాపరమేశ్వరి ఆలయానికి తీసుకొచ్చారు. పూణె, హర్యాణ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన డప్పు వాయిద్యాలు ప్రజలను అలరించాయి. ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావ్, కమిటీ సభ్యులు, అమ్మవారి విషయాలకు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి పురాణాన్ని తీసుకెళ్లారు. అలాగే శ్రీ రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ లక్ష్మి సమేత చెన్నకేశం స్వామి ఆలయం, శివాలయం, షిరిడి, సాయిబాబా ఆలయం, శ్రీ రాజరాజేశ్వరి, పెద్దమ్మ ఆలయాల్లో ఈనెల 13వ రకు దసరా ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి.

## కోదండరామ స్వామి ఆలయంలో వైభవంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో గురువారం దసరా ఉత్సవాలను ఆలయ కమిటి అధ్యక్షులు పేర్ల జనార్థన్, గౌరవాధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, సలహదారులు నూకల రెడ్డెయ్య, సెక్రటరీ బచ్చునాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలు వల్లంకొండు సత్యనారాయణ, విశ్వనాథు శ్రీరాములు,ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్, ఉపాధ్యక్షులు తులసి సుబ్రమణ్యంల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్ర నామార్చనతోపాటు పలు రకాల పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీమత్స్యావతరా అలంకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా కీ.శే.సముద్రాల పరదేశి, సముద్రాలచిన్నక్క కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మదళ్లపల్లె సత్యం, సగళా నాగరాజ, బ్రహ్మదండు వెంకటసుబ్బయ్య, యలకంటి సుబ్బరాయుడు, సతీష్, చాటకొండు సుబ్బారావు, కొలిశెట్టి శివప్రసాద్‌రావు, తోటంశెట్టి సతీష్, తులసి సుబ్బారావు, పబ్బతి చక్రపాణి, జూటూరు సురేష్‌బాబు, గొంట్ల సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.

## శ్రీబాలా త్రిపుర సుందరీదేవి అలంకారంలో సర్వమంగళదేవి అమ్మవారు



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 03, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని విశ్వభారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళదేవి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శ్రీబాల త్రిపుర సుందరీదేవిగా అమ్మవారిని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరిస్వామి అలంకరించారు. ఈ సందర్భంగా కుంకుమార్చనలు, మంగళహారతులు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఓబులేశ్వరమ్మ, ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్‌రెడ్డి, భూదేవమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అలంకారంలో ఆదిలక్ష్మిదేవి అలంకారం





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
దసరా ఉత్సవాలలో భాగంగా మహాలక్ష్మిదేవి ఆలయంలో గురువారం ఆలయ కమిటి అధ్యక్షులు పివిఎన్. ప్రసాద్, సెక్రటకిరి కొలిశెట్టి రమేష్, ట్రెజరర్ చీదళ్ల వెంకటసుబ్బయ్యలతో పాటుపలువురు కమిటి సభ్యులు ఆధ్వర్యంలో మహాలక్ష్మిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం ఆదిలక్ష్మిదేవి అలంకారంలో అమ్మవారు బక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదాతలుగా తుమ్మలపెంట, దరిశా రామయ్యకుమారులు తుమ్మలపెంట శివయ్య, సత్యనారాయణ అలాగే పత్తి నరసింహారావు కుటుంబ సభ్యులకు ఆలయ కమిటిసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పత్తి శ్రీనివాసులు, తుమ్మలపెంట సుధాకర్, జూటూరు రవి, మాలేపాటి వెంకటసుబ్బయ్య(బీమా), కొలిశెట్టిశివప్రసాద్, మాలేపాటి సురేష్‌బాబు,సురేష్, వల్లంకొండు నాగరాజు తోపాటు పత్తి రమాదేవి, కొలిశెట్టి రుక్మిణి, అనురాదా పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కనమర్లపూటి ప్రసాద్ సేవలు అభినందనీయం



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**
బద్వేలు పట్టణంలోని ఆర్యవైశ్యుల సమస్యల పట్ల నిరంతరాయంగా పరిష్కరించడంలో తెలుగుదేశం పార్టీ జిల్లా వాణిజ్యవిభాగం జనరల్ సెక్రటరీ, మాజీ మార్కెట్‌యార్డువైస్ ఛైర్మన్ కనమర్లపూటి ప్రసాద్‌అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి సునీల్‌కుమార్ అన్నారు. దసరాపండుగను పురస్కరించుకుని గురువారం వాసవి అపార్ట్‌మెంటులో నివాసం యుండే మాజీ మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్,కనమర్లపూటి ప్రసాద్, సతీమణి శ్రీదేవి కుటుంబ సభ్యులను :మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి సునీల్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వివిద రకాల డ్రైఫూట్స్‌ను అందించి వారికి దసరా శుభాకాంక్షలుతెలిపారు. అనంతరం సునీల్‌కుమార్ మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో ఆర్యవైశ్యులకు ఏ సమస్యలు వచ్చినా ప్రసాద్‌ముందుండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ ఉన్నారన్నారు. రాబోయే రోజులలో ప్రసాద్ సేవలు ఇలాగే కొనసాగించి అందరిమన్ననలు పొందడంతో పాటు ఆయన మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరంబద్వేలు ప్రాంత నాయకులు, రైతులు, అధికారులు, తదితరులకు వారు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి-ఆరోగ్యంగా ఉండండి



**ముద్దనూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**
ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పరిధిలోని 6వ వార్డులో గురువారం నాడు ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొట్లు, కూలర్స్, పూలకుండీలు, తీసిపారవేసిన సైకిల్ టైర్లు, కొబ్బరిబొండాలు మొదలైన వాటిలో లార్వా ఏమైనా ఉన్నదా అని పరిశీలించడం జరిగింది. డ్రైనేజెస్‌లో మురుగు నీరు కానీ, మంచి నీరు కాని సరిగా ప్రవహిస్తుందా లేదా పరిశీలించడం జరిగిందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి తెలిపారు. దోమ గ్రుడ్డ దశలోనే నిర్మూళన చేయడం వలన దోమ పుట్టదు, దోమ కుట్టదు అని అన్నారు. ప్రతి ఒక్కరు డ్రై డే, ఫ్రై డే చేయడం వలన దోమ లార్వాను నిర్మూళన చేయవచ్చని తెలిపారు. 6వ వార్డులో ప్రతి ఇంటిలో ఫీవర్ సర్వే చేయుస్తున్నట్లు తెలిపారు. జ్వరాలు వచ్చి చికిత్సపొందిన విశ్వ తేజ ప్రస్తుతం కడప రిమ్స్‌లో చికిత్స పొంది ప్రస్తుతం బాగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రణీత్ 12 సంవత్సరాల బాబు ఆరోగ్యంగా ఉన్నారు. అఖిల్ 5సంవత్సరాల బాబు ప్రొద్దుటూఉ మధుసూధన రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు, ప్రస్తుతం బాగా ఉందని వారి తండ్రి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఇందిరమ్మ, ఆశా కార్యకర్త భారతి ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుని మృతికి నివాళులర్పించి ఎమ్మెల్యే

**కాశినాయన, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):**
మండలంలోని వద్దమాను గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రమణారెడ్డి కుమారుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ గురువారం అతని మృతదేహాన్ని సదందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకుడికి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

